RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్ దినపత్రిక

వరంగల్ | బుధవారం | పేజీలు : 4
సంపుటి : 3, సంచిక : 73 | ఫిబ్రవరి 5, 2025 | వెల : రూ.3-00

www.vedhanews.in

**విలేకరులు కావలెను**

ప్రజా సమస్యల పరిష్కారమే మా ఎజెండా..ఇంత కాలం మేము ప్రచురించిన కథనాలే అందుకు ఉదాహరణ.. నిజమైన, నిఖార్సైన జర్నలిజానికి వేదికగా నిలుస్తున్న 'వేద న్యూస్' తెలుగు దినపత్రికలో నిజాలు రాసి నిఖార్సైన జర్నలిస్టుగా రాణించాలనుకునే వారికి ఇదే మా ఆహ్వానం..

9701923260, 9701920379

wait&see

# వెయిట్ & సీ



## వేచి చూసే ధోరణిలో ప్రతిపక్షాలు



- అతి తక్కువ కాలంలోనే సర్కారుపైన వ్యతిరేకత!
- 'స్థానిక' ఎన్నికల్లో హస్తం పై చేయి సాధించేనా?
- పకడ్బందీ వ్యూహ రచనలో విపక్షాలు.. సందర్భోచిత అమలుకు ప్లాన్

**వేద న్యూస్, ఫోకస్ టీమ్:**

రాష్ట్రంలో ప్రతిపక్షాలు 'వెయిట్ అండ్ సీ' అనే వ్యవహార సరళిని అనుసరిస్తున్నట్టుగా రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వంపైన వ్యతిరేకతను ఆయుధంగా మలుచుకుని పోరాటాల ద్వారా క్షేత్రస్థాయిలో దిగడానికి బదులుగా 'వేచి చూసే ధోరణి'లో ఉన్నట్టుగా పరిస్థితులను చూస్తుంటే స్పష్టమవుతోందని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. పదేండ్ల తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఈ క్రమంలో ఎన్నికలకు ముందు ఇచ్చిన గ్యారంటీలు, హామీల అమలుపై ప్రజాక్షేత్రంలో నిలదీయాల్సిన విపక్షాలు సరైన సందర్భం కోసం ఎదురుచూస్తున్నట్టుగా కనబడుతోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. హస్తం పార్టీ 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందర ఇచ్చిన హామీలన్నింటినీ ఒక్కొక్కటిగా ప్రస్తావిస్తతూ.. అమలు కాని అంశాలపై ఫోకస్ చేయాల్సిన అవకాశం ప్రతిపక్షాలకు ఉన్నప్పటికీ అసలు ఆ విషయమై కనీసంగా దృష్టి సారించడం లేదని బుద్ధిజీవులు, మేధావులు కొందరు పేర్కొంటున్నారు. 'నీళ్లు, నిధులు, నియామకాలు' త్రయ నినాదం .. అప్పటి గులాబీ పార్టీ నినాదం కాగా, ఈ విషయమై కాంగ్రెస్ పవర్‌లోకి వచ్చాక ఏ మేరకు దృష్టి సారించిందనే దానిపై క్వశ్చన్స్ అడగడంలో ఎవరూ బాధ్యత తీసుకోవడం లేదని స్పష్టమవుతోంది. కాళేశ్వరం కుంగిందనే విషయమై సర్కారు కమిషన్ వేయడం, నిధుల విషయంలో కనీసంగా పెన్షన్‌దారులకు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇవ్వలేని స్థితి, ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలని పేర్కొనడంతో పాటు మహిళలకు ప్రతి నెలా రూ.2,500 వంటి విషయాలపై నికరంగా మాట్లాడే ప్రతిపక్షాలు కనిపిస్తలేవని అంటున్నారు. మొత్తంగా రాబోయే 'స్థానిక' ఎన్నికల్లో కాంగ్రెస్ పై చేయి సాధించే పరిస్థితులు కనబడటం లేదనే వాదన ఓ వైపున ఉండగా, ప్రతిపక్షాలు సర్కారు పైన వ్యతిరేకతను తమ వైపు మరల్చుకోవడం కంటే కూడా.. కేవలం విమర్శలకు పరిమితమయ్యారనే చర్చ సైతం ఉంది. చూడాలి మరి. భవిష్యత్తులో రాజకీయ పరిణామాలు ఏ విధంగా చేంజ్ అవుతాయో..



## చిన్నారుల్లో ఉన్న కళలను ప్రోత్సహించాలి

### గ్రంథాలయాల చైర్మన్ మహ్మద్ అజీజ్ ఖాన్

**వేద న్యూస్, వరంగల్ :**

చిన్నారుల్లో ఉన్న కళల్ని తల్లిదండ్రులు ప్రోత్సహించాలని చదువు మాత్రమే కాకుండా ఇతర నైపుణ్యాలను వారిలో పెంపొందించాలని చిన్నారుల్లో చిత్ర కళను గుర్తించి పదును పెడుతున్న సాగంటి మంజులకు అభినందిస్తున్నాను అని జిల్లా గ్రంథాలయాల చైర్మన్ మహ్మద్ అజీజ్ ఖాన్ అన్నారు. మంగళవారం వరంగల్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ ప్రతి నెల నిర్వహించే డ్రాయింగ్ పోటీల్లో భాగంగా సంక్రాంతి పండుగ అంశంతో నిర్వహించిన పోటీల్లో పాల్గొని గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ సాగంటి మంజుల తో పాటు కాంగ్రెస్ లీడర్ కందుల సృజన్ కాంత్, పాటు సంస్థ చీఫ్ అడ్వైజర్ నిమ్మల శ్రీనివాస్, రాజేష్, శివ, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




4లో..

## కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి మొండి చెయ్యి

- మిర్యాలగూడ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ డబ్బికారీ మల్లేష్




## మార్కెట్లో వ్యాపారస్తులు నిరసన

**వేద న్యూస్, వరంగల్ జిల్లా :**

వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్లో మౌలిక సదుపాయాలు ఉండి ఉంటే కడారి సదానందం బ్రతికే వాడని చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి అన్నారు. వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్లో చాంబర్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 40 మంది వ్యాపారస్తులు మంగళవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. మార్కెట్ లో అంబులెన్స్, హాస్పిటల్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సోమవారం గుండెపోటుతో కడారి సదానందం అనే అడ్డి వ్యాపారి మార్కెట్లో మృతి చెందిన విషయం తెలిసిందే. ఆ వ్యాపారి సుమారు 40 నిమిషాల పాటు ప్రాణాలతో కొట్టుమిట్టాడి చనిపోయాడని, మార్కెట్‌లో అంబులెన్స్ సౌకర్యం ఉంటే బతికేవాడని వ్యాపారస్తులు ఆరోపించారు. మార్కెట్ కు బస్తీ దావాఖాన, అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. మార్కెట్ లో మరొకరికి ఇలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకే ఆందోళన చేపట్టామని తెలిపారు. దీంతో సుమారు 2 గంటల పాటు కాంటాలు నిలిచిపోవడంతో రైతులు ఆందోళన చెందారు. ఈ విషయం తెలుసుకున్న మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి పోలెపాక నిర్మల అక్కడికి చేరుకుని వ్యాపారులతో మాట్లాడారు. పలు సమస్యలను జిల్లా కలెక్టర్, మార్కెట్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. దీంతో వ్యాపారస్తులు నిరసన విరమించారు. దాంతో యధావిధిగా కొనుగోళ్లు జరిగాయి.

## కల్పనా దేవి పరిశ్రమను పరిశీలన

**వేద న్యూస్ శాయంపేట:**



స్వయం సహాయక సంఘం సభ్యురాలుగా ఉంటూ మహిళా పారిశ్రామికవేత్తగా ఎదిగి ఇటీవల ఢిల్లీలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న దాసరి కల్పనదేవి యొక్క యూనిట్‌ను లడక్, కాశ్మీర్ ప్రాంతాలకు సంబంధించిన ఎస్పిఎం, బిపిఎంఎస్, ఎంఐఎస్‌లు 18 సభ్యుల బృందం శాయంపేట లోని దాసరి కల్పన దేవి నాన్ ఓవెన్ బ్యాగ్స్ పరిశ్రమను పరిశీలించినట్లు శాయంపేట ఏపిఎం శ్రీధర్ రెడ్డి ప్రకటించడం జరిగింది. ఈ యూనిట్ ద్వారా ఒక మహిళ ఉపాధి పొందుతూ 8 ఎనిమిది మంది మహిళలకు ఉపాధి కల్పించడం పట్ల సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. ఆమె యొక్క అనుభవాలను అడిగి తెలుసుకోవడం కోసం హనుమకొండ జిల్లా డిఆర్డిఓ శ్రీనివాస్ ఆదేశానుసారం మంగళవారం శాయంపేట మండలంలో ఈ పర్యటన చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బలభద్ర హైమవతి, గాజుల స్వరూప, జంగం స్వర్ణ , నూటంకి అరుణ, మామిడి సరోజన, మామిడి మాధవి పాల్గొన్నారు.



## కేంద్ర బడ్జెట్ పై కాంగ్రెస్ అబద్ధపు ప్రచారాలు

**వేద న్యూస్, శాయంపేట :**

శాయంపేట మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది .ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ పార్లమెంట్లో నిర్మల సీతారాం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద మధ్యతరగతి ప్రజల రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రూపొందించబడింది అని అన్నారు. అన్ని వర్గాలకు సమన్యాయం చేసే విధంగా ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలో రూపొందించిన డ్రీమ్ బడ్జెట్ ఇది వికసిట్ భారత్ లక్ష్యాలను సాధించడానికి ఈ దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు ఈ బడ్జెట్ కీలక భూమిక పోషిస్తుందన్నారు. వ్యక్తిగత ఆదాయ పన్ను పరిమితిని 12 లక్షల రూపాయలకు పెంచడమే పెద్ద నిర్ణయం ఇది కోటి కుటుంబాలకు లాభం చేకూరుస్తుందని అన్నారు. బడ్జెట్ పై ఎలాంటి అవగాహన లేకుండా 6 గ్యారంటీ అమలు చేయ చాతగాక ఈ బడ్జెట్ పై తప్పుడు అబద్ధ ప్రచారాలు చేస్తున్నారని మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాయరాకుల మొగిలి, జిల్లా కౌన్సిల్ మెంబర్ కానుగుల నాగరాజు ,సీనియర్ నాయకులు విద్యాసాగర్ ఉప్పు రాజు, గడ్డం రమేష్, కొత్తపల్లి శ్రీకాంత్,మంద సురేష్, మోత్కూరి సత్యనారాయణ, కుక్కల మహేష్, బత్తుల రవి, బూత్ అధ్యక్షులు కడారి చంద్రమౌళి, బాసాని నవీన్, పున్నం సాంబయ్య, భూతం తిరుపతి, కన్నెబోయిన రమేష్, వంగరి శివ, కోమటి రాజశేఖర్, బాసాని లక్ష్మణ్, మొరే రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## కులగణన రిపోర్ట్ బోగస్.!

### తీన్మార్ మల్లన్న టీమ్ వరంగల్ జిల్లా కన్వీనర్ తానం రామన్ కుమార్

**వేద న్యూస్, డెస్క్ :**



కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం విడుదల చేసిన కులగణన రిపోర్ట్ అంత బోగస్ అని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న టీమ్ వరంగల్ జిల్లా కన్వీనర్ తానం రామన్ మండి పడ్డారు. కులగణన సర్వే 50 శాతం కూడా పూర్తి కాలేదని, కాంగ్రెస్ పార్టీ సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో

మిగతా 4వ పేజీలో..

